## ఐఐటీ విద్యార్థులకు..

# జాతీయ పురస్కారం



జాతీయ పురస్కార విజేతలతో ఐఐటీ డైరెక్టర్

భువనేశ్వర్:

స్థానిక భారతీయ సాంకేతిక సంస్థ (ఐఐటీ) విద్యార్థులు జాతీయ పురస్కారానికి అర్హత సాధించారు. జాతీయ సాంకేతిక దినోత్స వాన్ని పురస్కరించుకుని ఈ ఏడాది మే 11వ తేదీన ఢిల్లీలో జరగనున్న ప్రత్యేక కార్యక్రమంలో విజేత విద్యార్థులు జాతీయ పురస్కారం అందు కుంటారు. విద్యార్థుల్లో సృజనాత్మక భావాలను వెలుగులోకి తెచ్చి యువజన ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దేందుకు ఏటా జాతీయ అవార్డు ప్రదానం చేస్తారు. ఈ ఏడాది స్థానిక ఐఐటీ విద్యార్థులు రాహుల్ కుమార్ (సీఎస్ఈ 3వ సంవ త్సరం), రాహుల్ మెహనత్ (ఈసీఈ 3వ సంవ త్సరం), దీపక్ కె (ఎమ్ఈ 3వ సంవత్సరం) ఉన్నట్లు ప్రకటించారు. డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.వి.రాజ కుమార్ సారథ్యంలో ఈ సంస్థకు చెందిన విద్యార్థులు ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డు అందుకోవడం వరుసగా ఇది రెండోసారి కావడం విశేషం.

సాక్షి SAKSHI TELUGU DAILY
Thu, 28 February 2019
https://epaper.sakshi.com/c/37152689